క్లుప్తంగా

పోలీస్ స్టేషన్ తనిఖీ

హాలియా : తిరుమలగిరి(సాగర్) పోలీస్ స్టేషన్‌ను గురువారం మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ క్రైం రికార్డులను పరిశీలించడంతో పాటు పోలీస్ స్టేషన్‌ను వసతులు పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో క్రైం రెట్లు తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వెంట స్టేషన్ ఎస్‌ఐ వీరశేఖర్‌లతో పాటు పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

విద్యార్థి దశ నుంచే కష్టపడాలి



మాట్లాడుతున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ టౌన్ : ఉన్నత ఆశయ సాధన కోసం విద్యార్థి దశ నుంచి కష్టపడాలని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవంతో పాటు బాలల దినోత్సవంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మంత్రిగా జస్వంత్, ఎమ్మెల్యే జగన్, కలెక్టర్‌గా చరణ్, సబ్ కలెక్టర్‌గా శ్రీవాస్, వార్డు కౌన్సిలర్‌గా చరణ్, జిల్లా విద్యాశాఖాధికారిగా గణేష్, మండల విద్యాధికారిగా హేమంత్, పాఠశాల హెచ్‌ఎం మనోజ్‌లతో పాటు పలువురు విద్యార్థులు వేసిన వేషధారణ పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ రవినాయక్, పీఏసీఎస్ చైర్మన్ భావాని, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, జీటీఏ రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, కృష్ణకాంత్‌నాయక్, తావుర్యా, సంతోష్, అనిత, జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, బేబిరాణి, వెంకటరమణ రెడ్డి తదితరులున్నారు.

మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలి

కొండమల్లేపల్లి : ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం ఎంఈఓ నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శి రమావత్ లక్ష్మణ్, బుడిగ వెంకటేష్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ పెంచకుండా ప్రైమరీ విద్యార్థులకు రూ.4.97 పైసలతో 6,7,8 తరగతుల విద్యార్థులకు 7.45 పైసలతో 9,10 తరగతుల విద్యార్థులకు 9.95 పైసలతో భోజనాన్ని అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ విద్యాధికారులు పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్తీక్, వంశీకృష్ణ, రాజేష్, మనోహర్, మంజుల, స్వాతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హాలియా : మండలంలోని పులిమామిడి సబ్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని ఏఈ ధనరాజ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ఎర్రబెల్లి నుంచి అనుముల మండలంలోని పులిమామిడి సబ్‌స్టేషన్ వరకు కంపచెట్ల తొలగింపు కారణంగా ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్న 12 గంటల వరకు 33/11కేవీ పరిధిలో ఫీడర్ కింద విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. పులిమామిడి సబ్‌స్టేషన్ పరిధిలోని శ్రీనాథపురం, బంటువారిగూడెం, మార్లగడ్డగూడెం, పులిమామిడి, గూడెం ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. అదేవిధంగా రామడుగు సబ్‌స్టేషన్ పరిధిలోని ఫీటర్ కింద రామడుగు, చింతగూడెం, తిమ్మాపురం, కుపాసి పల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. సిబ్బందికి, అధికారులకు సహకరించాలని కోరారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



అఫ్నాను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

హాలియా : పట్టణంలోని వీఎస్‌ఆర్ హైస్కూల్‌కు చెందిన ఎండీ అఫ్నా జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ శివర్ల వెంకటయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 3, 4, 5,వ తేదీల్లో మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించిన అంతర్ జిల్లాల కబడ్డీ పోటీల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని అఫ్నా పాల్గొని చక్కటి ప్రతిభ కనబర్చి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. ఈనెల 16, 17, 18, 19వ తేదీల్లో మధ్యప్రదేశ్‌లో నిర్వహించనున్న జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టు తరఫున పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని అఫ్నాను పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్స్‌పాల్ అనీష్‌కుమార్, పీఈటీ సాయిరాంరెడ్డి ఉపాధ్యాయులు అభినందించారు.

ఘనంగా బాలల దినోత్సవం



మిర్యాలగూడ టౌన్ : శిష్య స్కూల్‌లో వివిధ వేషధారణలో చిన్నారులు



హాలియా : బహుమతులతో టైం స్కూల్ విద్యార్థులు

మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వేషధారణలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్



కొండమల్లేపల్లి : జెడ్పీహెచ్‌ఎస్‌లో నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



మిర్యాలగూడ అర్బన్ : డౌహిల్ హైస్కూల్‌లో డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు



హాలియా : లక్ష్యా స్కూల్ విద్యార్థులతో ఎస్‌ఐ



మిర్యాలగూడ టౌన్ : గాంధీపార్కు పాఠశాలలో..



అడవిదేవులపల్లి : జెడ్పీహెచ్‌ఎస్‌లో నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నాగార్జునసాగర్ : బుద్ధవనంలో గురుకుల పాఠశాల విద్యార్థులు



మిర్యాలగూడ : దామరచర్లలో..



పెద్దవూర : జెడ్పీహెచ్‌ఎస్‌లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న లింగారెడ్డి

మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టొద్దు

- సాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి



వజ్రతేజ రైస్ మిల్లులో ధాన్యం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

హాలియా : మిల్లర్లు ప్రతిరోజూ మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లు కొనుగోలు చేయాలని, రైతులను ఇబ్బంది పెట్టొదని సాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి అన్నారు. హాలియా మున్సిపాలిటీ పరిధిలోని వజ్రతేజ రైస్ మిల్లును గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లులో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్ల తీరుపై అక్కడి రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గ పరిధిలోని రైతులు ధాన్యం అమ్మకంలో ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లయితే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానన్నారు. మిల్లుల్లో రైతులు ధాన్యం విక్రయించే సమయంలో కొంత తేమ, తాలుశాతం ఎక్కువగా వస్తున్న కారణంతో మద్దతు ధర అటు, ఇటు వేస్తున్నట్లు తెలుస్తుందని, ఏదేమైనా రైతులకు మిల్లర్లు న్యాయం చేయాలని కోరారు. సన్నధాన్యానికి ప్రత్యేక కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అక్కడ మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ కూడా రైతులకు లభిస్తుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పేరూర్ శివాలయంలో ఎమ్మెల్యే పూజలు

అనుముల మండలంలోని పేరూర్ శివాలయాన్ని ఎమ్మెల్యే దర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి గురించి ఆలయ చైర్మన్ రిక్కల కొండారెడ్డిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. గుడికి సమీపంలో ఉన్న కోనేరును బాగు చేయించాలని స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు యడవెల్లి నరేందర్‌రెడ్డి, కూరాకుల నారాయణ గౌడ్, కుందూరు వెంకట్‌రెడ్డి, చింతల చంద్రారెడ్డి, నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, గౌనీ రాజా రమేష్ యాదవ్, కుందూరు రాజేందర్‌రెడ్డి, మిల్లర్లు చిట్టిపోలు యాదగిరి, రమేష్, వెంకటేశ్వర్లు, యశ్వంత్, హేమంత్, రైతులు తదితరులు ఉన్నారు.

దైవ చింతన కలిగి ఉండాలి

చింతపల్లి : మండల కేంద్రంలోని అయ్యప్పదేవాలయంలో గురువారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పమాలధారులు పుప్పాల వెంకటేశ్వర్లు, వెంకటేశ్, మేకల నరసింహ, కోటేష్, సాయి కిరణ్, సాయి, వంశీ, అంజయ్య, సతీష్, సురేష్, శ్రీకాంత్, శివ, రాధాకృష్ణ, ప్రవీణ్ పాల్గొన్నారు.

సర్వేలో తప్పులకు ఆస్కారం ఇవ్వొద్దు



మిర్యాలగూడ టౌన్ : సర్వేను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం కార్యాలయ అధికారి జె. రవిచంద్ర

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి, విద్య, కుల సర్వేలో తప్పులు లేకుండా సమగ్రంగా ఉండేలా చూడాలని డిప్యూటీ సీఎం కార్యాలయ అధికారి జె. రవిచంద్ర, నల్లగొండ జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ కోటేశ్వర్‌రావు అన్నారు. గురువారం పట్టణంలోని సీతారాంపురం, ముత్తిరెడ్డికుంటలో చేపట్టిన సర్వేను పరిశీలించి మాట్లాడారు. సర్వేపై ప్రజలలో ఎలాంటి అపోహాలు వద్దని, సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎన్యూమరేటర్లు దరఖాస్తులు నింపే సమయంలో సమగ్రంగా వివరాలు తీసుకొని నింపాలన్నారు. వారి వెంట మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, టీపీఎస్ అంజయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణలతో పాటు పలువురు ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు తదితరులున్నారు.

దేవరకొండ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేలో అధికారులు ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా చూడాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. సర్వేలో భాగంగా గురువారం ఎమ్మెల్యే బాలునాయక్ స్వగ్రామమైన సూర్యతండాలో ఎన్యుమరేటర్లు ఆయనకు సంబంధించిన కుటుంబ వివరాలను నమోదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యకక్రమంలో ఆర్డీఓ రమణారెడ్డి, ఎంపీడీఓ డానియల్, మాజీ సర్పంచ్ నారాయణ నాయక్, నాయకులు కొర్ర రవినాయక్, రెడ్యా, దంజీలాల్, దాన్య, కిషన్, గోపాల్, లాలు , రాజు పాల్గొన్నారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

డిండి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి సంబందితాధికారులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా విధులు నిర్వహిస్తున్న సూపర్‌వైజర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ వెంకన్న, ఆర్ఐ. శ్యామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత లేని చేప పిల్లలను సరఫరా చేయొద్దు



టెయిల్‌పాండ్‌లో చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

అడవిదేవులపల్లి : నాణ్యత లేని చేప పిల్లలను సరఫరా చేయొద్దని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో అడవిదేవులపల్లి సమీపంలోని టెయిల్‌పాండ్ రిజర్వాయర్‌లో చేప పిల్లలను వదిలి వేశారు. అనంతరం మత్స్యశాఖతో పాటు కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా చేప పిల్లలను విడుదల చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటే మీరు ఇలాంటి నాణ్యత లేని చేప పిల్లలను నీటిలో వదిలినా కూడా ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఈ చేప పిల్లలను తిరిగి పంపించి నాణ్యతతో కూడిన చేప పిల్లలను తిరిగి రిజర్వాయర్‌లో వదలాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారిని సరిత, ఎఫ్‌డీవో మారయ్య, డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, మత్స్యశాఖ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కొండలు, నాయకుడు దీరావత్ స్కైలాబ్‌నాయక్, పాదిల శ్రీనివాస్‌లు ఉన్నారు.

ఆదర్శరైతుల సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక

పెద్దఅడిశర్లపల్లి : పెద్దఅడిశర్లపల్లి మండలంలోని ఆదర్శ రైతుల సంక్షేమ సంఘాన్ని ఆదర్శ రైతులు ఎన్నుకున్నారు. గురువారం మండలంలోని అంగడిపేట ఎక్స్‌రోడ్ వద్ద గల రైతు భవనంలో ఏర్పాటు చేసిన ఆదర్శ రైతుల సమావేశంలో ఆదర్శ రైతులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎర్ర యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా లోకసాని రాంరెడ్డి, ఉపాధ్యక్షులుగా కుషలయ్య, అంజయ్య, కృష్ణయ్య, సహాయకార్యదర్శులుగా శ్రీను, నారాయణదాసు వెంకటేశ్వర్లు, రవీందర్, కోశాధికారిగా సాయన్న, సభ్యులుగా వాలు, జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రయ్య, శ్రావణ్‌లను ఎన్నరకున్నారు.

కరాటేతోనే మహిళలకు భద్రత



పెద్దవూర : సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఓ జ్యోత్స్న

త్రిపురారం : కరాటేతోనే మహిళలకు భద్రత ఉంటుందని జీసీడీఓ పెండ్యాల సరిత అన్నారు. గురువారం జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా నిడమనూరు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యార్థినులకు ఉచిత కరాటే శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలసి జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జీసీడీఓ సరిత మాట్లాడుతూ.. నేటి సమాజంలో పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ మహిళలపై లైంగిక వేదింపులు మాత్రం తగ్గడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు ఎంఈఓ లావురి వెంకన్న నాయక్, పాఠశాల ప్రత్యేక అధికారి పద్మరాణి, ఉపాధ్యాయులు అశ్విని, షహిన్ సుల్తాన్, అనిత, చంద్రకళ, పీఈటీ నాగలక్ష్మి, వెంకట్, రమేష్, నరహరి, తదితరులు పాల్గొన్నారు.

బాలికా సాధికారతకు కేజీబీవీలు నిలయాలు

పెద్దవూర: బాలికా సాధికారితకు కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలు(కేజీబీవీ) నిలయాలని స్పెషల్ ఆఫీసర్(ఎస్ఓ) బి.జ్యోత్స్న అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కేజీబీవీలో సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. బాలికల స్వీయ రక్షణ కోసం ప్రభుత్వం కేజీబీవీలలో కరాటే శిక్షణను ఇస్తుందని తెలిపారు. విద్యార్థినులు కరాటే వంటి స్వీయ రక్షణలో శిక్షణను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, అరుణ, నాగలక్ష్మీ, మంజుల, వరలక్ష్మీ, సువర్ణ, అనుష, లావణ్య, శోభారాణి, మంగమ్మ, రజిత, శ్రవంతి తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధే సహకార సంఘాల ధ్యేయం



వేములపల్లి : జెండాను ఆవిష్కరిస్తున్న పీఏసీఎస్ రాములుయాదవ్



త్రిపురారం : పెద్దదేవులపల్లి పీఏసీఎస్ ఎదుట జెండా ఆవిష్కరిస్తున్న సీఈఓ గోవర్ధన్

వేములపల్లి : అన్నదాతల అభివృద్ధే ధ్యేయంగా సహకార సంఘాలు పనిచేస్తున్నాయని పీఏసీఎస్ చైర్మన్ జడ రాములుయాదవ్ అన్నారు. ఈనెల 14 నుంచి 20వరకు నిర్వహించే సహకార వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ సంఘం ఆవరణలో ఆయన సహకార జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వల్లభదాస్ పద్మవెంకటయ్య, డైరెక్టర్లు మాలి శంకర్‌రెడ్డి, సాంబమూర్తి, లక్ష్రప్రకాశ్, సీఈఓ రవీంద్రరావు, యాకోబు పాల్గొన్నారు.

త్రిపురారం : మండలంలోని పెద్దదేవుల పల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో సహకార వార్షికోత్సవాన్ని సిబ్బంది, పాలక వర్గ సభ్యులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి సెల్యూట్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద దేవుల పల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్ గుండె బోయిన వెంకటేశ్వర్లు, సీఈఓ దూళిపాళ్ల గోవర్ధన్, కోలా సైదులు, విష్ణు, కుర్ర వెంకన్న, కాంతాచారి, గోవింద్, దైద రవి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

చందంపేట : అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా చందంపేట మండలంలోని తిమ్మాపురం, చిత్రియాల పీఏసీఎస్‌లలో గురువారం జెండావిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిత్రియాల పీఏసీఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి, తిమ్మాపురం పీఏసీఎస్ చైర్మన్ కొంగ్ర శ్రీశైలంయాదవ్, సభ్యులు గడ్డం వెంకటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

పూలదండకు నోచుకోని నెహ్రూ విగ్రహం



నెహ్రూ పార్కులోని జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహం

నాగార్జునసాగర్ : నందికొండ లోగల నెహ్రూపార్కులో ఏర్పాటు చేసిన మాజీప్రధాని జవహర్ లాల్‌నెహ్రూ విగ్రహం ఆయన జన్మదినం రోజైన నవంబర్ 14న కనీసం పూలదండకు నోచుకోలేదు. చాచా నెహ్రూకు పిల్లలతో పాటు నాగార్జునసాగర్ అంటే ఎంతో ఇష్టం అందుకే ఆయన సతీమణి కమలానెహ్రూ పేరుతో ఇక్కడ ఏరియా ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. చిల్డ్రన్ పార్కు, నెహ్రూ పార్కులను ఏర్పాటు చేసి ఆయనపై ప్రేమను చాటారు. అన్ని కార్యాయాలకు సమీపంలోనే నెహ్రూకు విగ్రహం ఉంది.. కానీ ఒక్కరు కూడా దండ వేయకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

నేడు 'డయల్ యువర్ డీఎం'

దేవరకొండ : ఆర్టీసీ డిపోలో శుక్రవారం 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డీఎం రమేష్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించే ఈ 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమంలో దేవరకొండ డిపో పరిధిలో ఆర్టీసీ బస్సులకు సంబంధించి ఏమైనా సలహాలు, సూచనలు లేదా ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు.సెల్ నంబర్ 9959226311లో సంప్రదించాలని కోరారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పబ్లిక్ హెల్త్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ డ్రెయినేజీ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం పబ్లిక్ హెల్త్ ఎస్‌సీ కందుకూరి వెంకటేశ్వర్లు పట్టణంలోని హౌసింగ్‌బోర్డులో నడుస్తున్న అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ పనులతో పాటు అమృత్ స్కీం కింద చేపట్టనున్న వాటర్ ట్యాంక్ నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ సత్యనారాయణ, డీఈ మనోరమణ, మున్సిపల్ డీఈ వెంకన్న, అమృత్ ప్రాజెక్టు మేనేజర్లు నాగరాజు, రమేష్‌రెడ్డి, ఇన్‌చార్జ్ మరియాదాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పోస్టర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ టౌన్ : నల్లగొండలోని జూలకంటి ఇంద్రారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఈనెల 23న నిర్వహించే మాలల ఉద్యోగులు ఆత్మీయ సమ్మేళనం వాల్ పోస్టర్, కరపత్రాన్ని గురువారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర వైస్ చైర్మన్ తాళ్లపల్లి రవి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాల ఉద్యోగుల జిల్లా చైర్మన్ శ్రీనివాస్, రాష్ట్ర వైస్ చైర్మన్ పున్నమ్మ, శౌరీ, నగేష్ జోసఫ్, పాల్గొన్నారు.

వార్షికోత్సవాలను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ అర్బన్ : సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా డిసెంబర్ 30న నల్లగొండ పట్టణంలో నిర్వహించనున్న శతాబ్ది వార్షికోత్సవ మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ వందేళ్ల ఆవిర్భావ వేడులనకు ఉత్సాహంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎండీ సయ్యద్, నాయకులు లింగానాయక్, యాదగిరి, కనకయ్య, వెంకన్న, దుర్గమ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు అందజేత

డిండి : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గురువారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు, మత్స్యశాఖా సొసైటీ చెర్మన్ మేకల కాశన్న రూ. 12వేలు ఖర్చు చేసి టై, బెల్టులు ఉచితంగా అందజేశారు ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

నేడు అయ్యప్ప మహా పడిపూజ

పెద్దవూర : మండలంలోని బట్టుగూడెం గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం సాయంత్రం హరిహర సుత అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పూజా నిర్వాహకులు కూన్‌రెడ్డి గోవిందరెడ్డి తెలిపారు. పడి పూజా కార్యక్రమానికి అయ్యప్ప, ఆంజనేయ, శివ మాలాధారణ స్వాములతో పాటు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

దాతల సహకారం అభినందనీయం

త్రిపురారం : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతల సహకారం అభినందనీయమని త్రిపురారం ఎంఈఓ రవి నాయక్ అన్నారు. గురువారం జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా మండలంలోని మాటూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు బంజారా మహిళ ఎన్‌జీఓ పౌండర్ డాక్టర్ ఆనంద్, మిత్రులు హరిప్రియ, ఇస్లావత్ సుజాతలు సంయుక్తంగా పాఠశాలకు ఎల్‌ఈడీ టీవిని బహూకరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రవి నాయక్ మాట్లాడుతూ.. డాక్టర్ ఆనంద్ బంజారా మహిళా సొసైటీ ఆధ్వర్యంలో ఆరేళ్లుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థుల చదువులకు సహాయ సహకారాలు అందించడం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోనాధ్యాయులు వాసు, గోవంద్, ఉపాధ్యాయలు తదితరులు పాల్గొన్నారు.

దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

డిండి : దైవచింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వడ్త్య రమేష్ నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అంబోతుతండాల్లో నూతనంగా నిర్మిస్తున్న తుల్జాభవాని ఆలయ అభివృద్ధి పనులకు రూ.100116 చెక్కును ఆయన అందజేశారు. అదేవిధంగా బొల్లనపల్లితండాలో నిర్మించిన కనకదుర్గమ్మ ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేసి ఆలయం చుట్టూ ఏర్పాటు చేసిన గ్రిల్స్‌కు అవసరమైన డబ్బును అందజేశారు.

మొల్ల విగ్రహం ఏర్పాటుకు సహకరించాలి

కొండమల్లేపల్లి : సాగర్ ఎమ్మెల్యే కుందూరు రఘురవీర్‌రెడ్డి స్పందించి మొల్ల విగ్రహం ఏర్పాటుకు సహకరించాలని దేవరకొండ డివిజన్ శాలివాహన సంఘం అధ్యక్షులు తోటపల్లి కిరణ్ కోరారు. దేవరకొండ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా పట్టణంలో కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన తొలి తెలుగు కవయిత్రి మొల్ల విగ్రహ ప్రతిష్ఠాపనకు సిద్ధం చేసిన దిమ్మెను తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని తెలుగు భాషలో సరళమైన పదాలతో అందరికీ అర్థమయ్యేలా మొల్ల రచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శాలివాహన సంఘం మండల కన్వీనర్ ఏరుకొండ రాము, ఎలిమినేటి సాయి, బొడ్డుపల్లి జంగయ్య, తోటపల్లి వెంకటయ్య, శంకర్, ముత్యాలు, రమేష్, శ్రీను, బాలకృష్ణ, ఏరుకొండ సైదులు, కిరణ్, వెంకటేష్ పాల్గొన్నారు.

అధిక సాంద్రత పద్ధతిలో సాగు లాభదాయకం



మాట్లాడుతున్న శాస్త్రవేత్త వెంకటయ్య

పెద్దవూర : పత్తిని అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేయడం రైతులకు లాభదాయకంగా ఉంటుందని పాలెం రీజనల్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్(ఆర్ఏఆర్ఎస్) అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్(ఏడీఆర్) డాక్టర్ ఎం. వెంకటయ్య అన్నారు. గురువారం క్షేత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని చిన్నగూడెం గ్రామంలో కంపాసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అధిక సాంద్రత పద్ధతిలో పత్తిసాగుపై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మిగిలిన పంటల కంటే పత్తి పంటకు చీడపీడల వలన కలిగే నష్టం ఎక్కువ అని అన్నారు. సాధారణ పత్తిసాగుకు భిన్నంగా మొక్కలు, వరుసల మధ్యదూరం తగ్గించి ఎకరాకు ఎక్కువ మొక్కలు వచ్చేలా నాటుకోవడమే అధిక సాంద్రత పద్ధతి అని పేర్కొన్నారు. ఈ పద్ధతిలో వరుసల మధ్య 90సెంటీమీటర్లు, మొక్కల మధ్య 15 సెంటిమీటర్ల ఉండేలా విత్తుకుంటే ఎకరాకు 29 629 మొక్కలు వస్తాయన్నారు. విత్తనాలు ఎకరాకు 2.5 కిలోలు అవసరం అవుతాయని పేర్కొన్నారు. డిసెంబర్ నెలలోనే పత్తి పంట కాలం ముగుస్తుందని, ఆ తర్వాత పెసర, మినుము లాంటి పంటలను సాగు చేసుకోవచ్చునని నేల కూడా సారవంతం అవుతుందని తెలిపారు. రసం పీల్చే పురుగుల నివారణకు విచ్చలవిడిగా రసాయన మందులను పిచికారీ చేయకుండా కాండానికి మందు పూసే పద్ధతిని పాటించాలని సూచించారు. ఎకరానికి 8 లింగార్షక బుట్టలను పెట్టుకుంటే పురుగుల ఉధృతిని తగ్గించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ వీరన్న, డాక్టర్ శ్రీనివాస్‌రావు, డాక్టర్ ఎస్ ఓంప్రకాశ్, డి.అశ్విని, డాక్టర్ కె.చంద్రశేఖర్, ఏ.రాములమ్మ, ఎస్ పల్లవి పాల్గొన్నారు.